# O Janmabhoomi Bharati

Singer: Vijaya Vipanchi

## TELUGU

ఓ జన్మభూమి భారతి - ఓ పుణ్యభూమి భారతి
ఓ వందనీయ భారతి  - అభినందనీయ భారతి

జీవన కుసుమమొసంగి ఆరాధింతుము జననీ
ఎన్నెన్ని జన్మలైనా నీ పూజ చేతుమమ్మా
నిన్నే స్మరింతుమమ్మా ||ఓ జన్మభూమి||

నీ మకుట మైన హిమగిరి జగమెల్ల మెరయు చుండ
సాగరము రతనములతో అంజలి  ఘటించుచుండ
నా మాతృభూమి ఇదియని ఎలుగెత్తి పాడుకొనుచు
నీ సేవ చేయ జననీ మా జన్మ ధన్యమమ్మా ||ఓ జన్మభూమి||

శక హూణ మ్లేఛ్చులంతా  ఈ భూమి నాక్రమింప
నీ స్పూర్తి తోడ జననీ విక్రముని వంటి వీరుల్
తమ సర్వ శక్తి తోడ జాతిని సమైఖ్య పరచి
అరి తతుల చండినారు నీ వీర పుత్రులమ్మా
నీ పూజ చేతుమమ్మా ||ఓ జన్మభూమి||

Generated by Vijayavipanchi